




## జిల్లా ప్రజలకు భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు



**మెదక్ (ప్రజాజ్యోతి )13 జనవరి :** జిల్లా ప్రజలకు భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ హిందువులు జరుపుకునే పండుగల్లో అతి పెద్ద పండగ సంక్రాంతి అని,ఈ పండగ ను,మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవ రోజు కనుమగా మూడు రోజులు జరుపుకుంటారని తెలిపారు.పేద, ధనిక అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందుడుగు వేయాలని కలెక్టర్ అభిలషించారు.ప్రతి కుటుంబం భోగి భాగ్యాలతో వెలుగొందాలని,భోగి మంటలు, వెలుగులు, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, మకర సంక్రాంతి కాంతులతో ప్రతి ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయ మానంగా వెలుగొందాలని, కనుమ కాంతులతో పల్లె సీమలు, ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.





# విదేశీ సంస్కృతిని విడనాడండి

**వినూత్నంగా జన్మదిన వేడుకలు**

**అభినందించిన పీఠాధిపతులు**

**విద్యార్థులు, వృద్ధులకు వస్త్రదానం**

జహీరాబాద్, జనవరి 13( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ ఝరాసంగం మండల పరిధిలోని బర్దిపూర్ లో గల దత్తగిరి ఆశ్రమంలో పాశ్చాత్య పోకడలను పక్కన పెట్టి, మన సనాతన ధర్మాన్ని ప్రతిబింబించే విధంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి, సిద్దేశ్వరానంద గిరి పేర్కొన్నారు. విదేశీ సంస్కృతి ప్రభావాన్ని విడనాడాలని వారు పిలుపునిచ్చారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం దిగువవాడి గ్రామానికి చెందిన రైతుపూజ గురునాథ్ రెడ్డి దంపతులు తమ కుమారుడు చిన్నారి అక్షయ రెడ్డి జన్మదిన వేడుకలను దత్తక్షేత్రంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గోపూజ, దత్తాత్రేయ స్వామివారికి అభిషేకం, మహా రుద్రాభిషేకం చేశారు. ఆశ్రమంలో చదువు కుంటున్న వేద పాఠశాల విద్యార్థులు, వృద్ధులు, భక్తుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించి, వారందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. సుమారు 120 మందికి మూడు పూటల భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. సమాజానికి ఉపయోగపడేలా వినూత్నంగా జన్మదిన వేడుకలు నిర్వహించి నందుకు పీఠాధిపతులు చిన్నారి అక్షయ రెడ్డిని, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఆశీర్వదించి అభినందించారు.



## స్వతంత్ర సమరయోధులు శివరావు షట్కార్ ఆశయాలు కొనసాగిద్దాం..

**తోర్నల్ సర్పంచ్ పి. సంగమేశ్వర్**

నారాయణఖేడ్ జనవరి 13 (ప్రజా జ్యోతి) స్వతంత్ర సమరయోధులు శివరావు షట్కార్ 30 వర్ధంతి తోర్నల్ సర్పంచ్ పి. సంగమేశ్వర్ ఉపసర్పంచ్, ఆంబోజి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున పాటిల్ పాల్గొనడం జరిగింది. అనంతరం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ చేతుల మీదుగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజప్ప అందుర్, శివయ్య స్వామి, సంగాయ స్వామి, కాలేజ్, కొటారి నరసింహులు, రవికుమార్, శ్రీనివాస్ సెట్, చల్ల విజేందర్రెడ్డి, కాశిరెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

## ప్రాణం పోతే కుటుంబం

# రోడ్డు పాలు

**చిన్న నిర్లక్ష్యం కుటుంబాన్ని శోకసముద్రంలో ముంచుతుంది.**

**కళ్లకు కట్టినట్లుగా బాధను వివరించిన తల్లిదండ్రులు.**

**సర్పంచ్ దయాకర్ గౌడ్ ను అభినందించిన..... జిల్లా ఎస్పీ**

**“ఆర్రైవ్ అలైవ్ ” -- ప్రతి కుటుంబం ఆనందంతో జీవించాలి.**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**






కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 13: దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన,“ూతీతీఱఙవ ూశ్రీఱఙవ” (అరైవ్ అలైవ్) డీజీపీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా అనే వినూతన అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో ఘనంగా మంగళవారం ప్రారంభమైంది.జనవరి 13 నుండి 24 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, తొలి రోజు కూల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతం శెట్టిపల్లి గ్రామంలో సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పాల్గొని కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని గ్రామస్తులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ప్రాణాలకు రక్షణ కవచంలాంటిదని, అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు, ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా వినియో గించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అతివేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలునడపడం, సైనాదంగా మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో ఒక ఉద్యమంలా కొనసాగాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా, అదే గ్రామానికి చెందిన 25 సంవత్సరాల యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటనను ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో వివరిస్తూ, ఆ విషాదాన్ని కళ్లకు కట్టినట్లుగా గ్రామస్తులకు తెలియజేశారు. ఈ సంఘటన అక్కడి వారందరినీ చలింపజేసి, రోడ్డు భద్రత యొక్క ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేసింది.చివరగా గ్రామస్థులతో రోడ్డు భద్రత పై ప్రతీజ్ఞ చేయించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సర్పంచ్ దయాకర్ గౌడ్ ను జిల్లా ఎస్పీ అభినందించారు.అనంతరం గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ, మెదక్ రూరల్ సీఐ జార్జ్, ఏఎంవీఐ శ్రీనివాస రావు, కూల్చారం ఎస్సై అహమ్మద్ మోహినొద్దీన్, సర్పంచ్ లు దయాకర్ గౌడ్,మధుసూదన్ రెడ్డి,ఆంజనేయులు, ఉప సర్పంచ్ గుండు నానీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జగిర్యాలలో ఉచిత పశువైద్య శిబిరం

ప్రజా జ్యోతి రేగోడ్ (13 జనవరి 2026): రేగోడ్ మండలంలోని జాగిర్యాల గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ వారి సహకారంతో ఉచిత పశువైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ర్యాకల వీరమ్మ గారు ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాన్ని పాడి రైతులకు గ్రామ ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రేగోడ్ మండలం పశు వైద్యాధికారి డాక్టర్ వీరేశం మాట్లాడుతూ పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడి కట్టేలా చూసుకోవాలన్నారు లేగ దూడలకు నట్టల నివారణ ముందు తాగించు కోవాలి పాడి రైతులకు సూచించడం జరిగింది మెదక్ జిల్లా గోపాలమిత్ర సూపర్వైజర్ యం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పాడి పశువు ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భదారణ చేయించుకోవాలని తెలియజేశారు కార్యక్రమంలో మెదక్ జిల్లా గోపాల మిత్ర అధ్యక్షుడు పి. మల్లేశం గౌడ్ గోపాల మిత్ర డి. హరీష్ బి. భూమయ్య ఉప సర్పంచ్ బొయిని రమేష్, మాజీ సర్పంచ్ జుర్రు నర్సిములు,వార్డ్ మెంబెర్ అప్పోజిపల్లి సాయిలు, మాజీ ఎంపీటీసీ భూమయ్య గారు గ్రామ ప్రజలు మరియు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు

## స్వాతంత్ర సమరయోధుడు శివరావు శెట్కార్ 30 వర్ధంతి . పలువురు పార్టీ కార్యకర్తలకు సన్మానించిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్



కల్హే ర్. 13. జనవరి ట(ప్రజా జ్యోతి. భారతదేశ స్వతంత్ర సమరం లో పాల్గొన్న సమర యోధుడు శివ రావు శెట్కార్ 30వ వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ శెట్కా ర్. నగేష్ శెట్కార్. స్వాతంత్ర సమర యోధుడైన శివరావు శెట్కార్. నారాయణ ఖేడ్ నియోజకవర్గం ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయం అని ప్రజలు నేటికీ జ్ఞాపకాలు చేసుకుంటున్నారు స్వాప్వకుడు అప్పన్న హస్తం అందించే యోధుడు బలహీన వర్గాల కొరకు ముందుండి స్వయం అందించిన సమరయోధుడు అని ప్రజలు జ్ఞాపకం చేసుకుంటున్నారు. 30 వర్ధంతి సందర్భంగా కల్హే ర్ మండలానికి చెందిన గైని దేవదాస్ కీ మెమెంటును బహుత్కరిస్తూ శాలువాతో సన్మానించినా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ శెట్కార్. కాంగ్రెస్ పార్టీకి నిరంతరం కృషిచేసిన పార్టీ కొరకు పనిచేసే ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ సన్మానిస్తుందని వారి కృషి ఫలితమే కాంగ్రెస్ పార్టీకి బలమని తెలిపారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం






## మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

కౌడిపల్లిప్రజా జ్యోతి జనవరి13

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని, ఒక్క రోడ్డు ప్రమాదం ఒక మంచి కుటుంబాన్ని పూర్తిగా నాశనం చేసే ప్రమాదం ఉందని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాలను చాలా వరకు అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు.

మంగళవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో, కౌడిపల్లి నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి కౌడిపల్లి ఎస్సై మురళి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాలను బాధ్యతాయుతంగా నడపాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. చిన్న దూర ప్రయాణమైనా హెల్మెట్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. వాహనాలకు ఇన్సూరెన్స్ ఉండటం వల్ల ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనకుండా కొంత భద్రత కలుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం మానవ బాంబుతో సమానమని, అలా నడిపేవారు తమకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారతారని హెచ్చరించారు.

అనంతరం అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ డీజీపీ ఆదేశాల మేరకు "క్షేమంగా చేరుకోవాలి" అనే నినాదంతో పది రోజుల పాటు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెదక్ జిల్లాలో 2024తో పోలిస్తే 2025లో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. అవగాహన ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చన్న ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించవద్దని, ప్రయాణంలో ఓపిక చాలా అవసరమని సూచించారు. వాహనాల సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, ప్రతి ఒక్కరూ నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు మరింతగా తగ్గుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్‌తో పాటు సర్పంచులు బోయిని వీరయ్య, శివానంద రెడ్డి, తిరుపతి రెడ్డి, రవికుమార్, బాకీ సుమలత, గొల్ల శేఖులు యాదవ్, నాయకులు కుమ్మరి సతీష్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, డ్రైవర్లు, యువకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన వాహనదారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా "అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 13:

రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకొని శివ్వంపేట పోలీస్ స్టేషన్ ఎస్సై మధుకర్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి "అరైవ్ అలైవ అనే రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని దొంతి మరియు చండి గ్రామాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం,నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపకూడదనే విషయంతో పాటు అధిక వేగం ప్రమాదాలకు దారి తీస్తుందని వివరించారు.రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘిస్తే జరిగే ప్రాణ నష్టం,ఆర్థిక నష్టం కుటుంబాలపై పడే దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితులు తమ వ్యక్తిగత అనుభవాలు,ఎదుర్కొన్న కష్టాలు, మానసిక వేదనలను ప్రజలతో పంచుకున్నారు.వారి అనుభవాలు ప్రజలపై గాఢమైన



ప్రభావం చూపాయని పోలీసులు తెలిపారు.

ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకునే విధంగా వాహనాలు నడపాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మధుకర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు



## ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరితగతిన నిర్మించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 13: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వశీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం రామాయంపేట మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించనున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ గ్రేటర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడు తూ ..జిల్లాలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థ లను ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నెలకొల్పుతుందని అన్నారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం, రవాణా సదుపాయం, విద్యార్థులకు ఏ మేరకు భద్రత ఉంటుంది, నేల స్వభావం తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ అధికారులు ఉన్నారు.

## చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి



నర్సాపూర్, జనవరి 13 (ప్రజాజ్యోతి) చేపల వేటుకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందిన విషాద ఘటన మండలంలోని తుజాల్పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బర్ల శ్రీశైలం (45) అప్పుడప్పుడు గ్రామంలోని దామర చెరువులో చేపలు పడుతుంటాడు. అదేవిధంగా మంగళవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో భార్య నిద్రిస్తుండగా, శ్రీశైలం చేపల వేటు కోసం చెరువుకు వెళ్లాడు. ఉదయం 9 గంటల ప్రాంతంలో అతని భార్య సుజాత పొలం పనులకు వెళు తుండగా, చెరువు గట్టుపై భర్తకు సంబంధించిన బట్టలు, చెప్పులు, సెల్ఫోన్ కనిపించాయి. అనుమానంతో ఆమె చెరువు వద్దకు వెళ్లి చూడగా.. వలలో చిక్కుకుపోయి నీటిపై తేలుతూ కనిపించాడు. ఆమె కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకుని పోలీసులకు సమాచార అందించడంతో మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# జిల్లా వ్యవసాయ శాఖ పనితీరు హర్షనీయం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ (ప్రజాజ్యోతి )13 జనవరి : రైతులు పురుగు మందులు పిచికారి చేసే క్రమంలో వారి ఆరోగ్య పరిరక్షణకై సంరక్షణ కిట్లు అందజేయడం జిల్లా వ్యవసాయ శాఖ పనితీరు హర్షనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన అధికారులు పూల బొకేలుకు బదులు రైతులు పురుగుమందులు పిచికారి చేసే క్రమంలో ఆరోగ్యం రక్షణకై సంరక్షణ కిట్లు అందజేసినట్లయితే రైతులకు మేలు చేసిన వారు అవుతారని కలెక్టర్ పిలుపుమేరకు జిల్లా వ్యవసాయ శాఖ వినూత్న ఆలోచనతో ముందుకు సాగుతూ జిల్లా కలెక్టర్కు సంరక్షణ కిట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అనునిత్యం పురుగులు నుండి తెగుళ్ల నుండి కలుపు మొక్కల బారిన పడకుండా తమ పంటలను కాపాడుకో వడానికి పురుగుమందులను తెగుళ్ల మందులను కలుపు మందులను వాడే క్రమంలో అత్యంత విషపూరితమైన ఈ రసాయనాలు రైతుల శరీర భాగాలపై పడ్డప్పుడు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది వీటి నుండి రక్షించడానికి సంరక్షణ కిట్లు ప్రత్యేకంగా రూపొందించడం జరిగింది దీనిలో చేతికి తొడిగే తొడుగులు, కళ్ళద్దాలు, శరీర భాగాలపై పడకుండా షర్టు మరియు ప్యాంటు రెగ్జిన్తో తయారు చేయబడింది ఇవి వేసుకోవడం ద్వారా పురుగు మందుల యొక్క ప్రభావం నేరుగా శరీర భాగాలపై పడే అవకాశాలు తక్కువ, నిరంతరం రైతు సేవలో ఉండేటువంటి వ్యవసాయ శాఖ రైతు యొక్క ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఈ సంరక్షణ కిట్లను అందజే యడం జరిగింది. అంతకుముందు జిల్లా వ్యవసాయ అధికారులు మండల వ్యవసాయ అధికారులతో కలిసి అగ్రికల్చర్ డైరీలను ఆవిష్కరించారు.

# రోడ్డు నియమాలు పాటిస్తేనే ప్రాణ భద్రత

### -రోడ్డుపై జాగ్రత్తే జీవన భరోసా- ప్రజలతో భద్రత ప్రతిజ్ఞ -ప్రతి ప్రయాణం సురక్షితం కావాలి -రోడ్డు ప్రమాదాలపై డీఎస్పీ నరేందర్ గౌడ్ హెచ్చరిక




వెల్దుర్తి-మాసాయిపేట్ ప్రజాజ్యోతి జనవరి 13: మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ సూచనల మేరకు డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను ఆహ్వానించి, వారు ఎదుర్కొంటున్న కష్టాలు, బాధలను ప్రజల ముందుంచారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, దాంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక-మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని, చట్టాల ప్రకారం వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకమని హెచ్చరిస్తూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీట్బెల్ట్ వినియోగించాలని తెలియజేశారు. అనంతరం రోడ్డు భద్రత పాటిస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ నరేందర్ గౌడ్తో పాటు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, తహసీల్దార్ జ్ఞాన జ్యోతి, జిల్లా వర్కింగ్ ఫోరం సర్పంచ్ వీరన్న గారి కృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





## శ్రీ మాధవనంద సరస్వతి కరములచే శ్రీ జ్యోతిష్యాలయ కరపత్రిక ఆవిష్కరణ.

అల్లాదుర్గం జనవరి 13 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. శ్రీ మాధవానంద సరస్వతి స్వామి కరములచే శ్రీ జ్యోతిష్యాలయ కరపత్రిక మంగళవారం ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన ప్రసిద్ధ శ్రీ వైదిక స్మార్త జ్యోతిష పండితులు శ్రీ ప్రవీణ్ శర్మ స్వగృహంలో రంగంపేట పీఠాధిపతి మాధవ నంద స్వామి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా స్వామివారిని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులు స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

## ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకొనగలరు.. ఫీల్డ్ అసిస్టెంట్ రఘు వీర్.



కల్హే ర్ 13.జనవరి. ప్రజా జ్యోతి.. సంగారెడ్డి జిల్లా లోని కల్హే ర్ గ్రామ ఉపాధి హామీ వినియోగించు కావాలి తెలిపారు. గ్రామములో ఉపాధి హామీ పనులు మొదలైనవి కావున అందరు కూడా ఉపాధి హామీ పనులకు రావాల్సిందిగా కోరుతున్నాము లేనిచో మీ జాబ్ కార్డులు శాశ్వతంగా తొలిగిపోవును పని గురించి దరఖాస్తు చేసుకోవాలి నేను గ్రామపంచాయతీ నందు అందుబాటులో ఉండగలను.

## దొంతి గ్రామం 9వ వార్డులో సొంత నిధులతో నీటి సమస్య పరిష్కారం

### ప్రజాప్రతినిధుల అభినందనలు



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 13:మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దొంతి గ్రామంలోని 9వ వార్డులో ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపరచాలనే లక్ష్యంతో సర్పంచి అభ్యర్థి నీరుడి బాబు సుశీల సొంత నిధులతో బోరు బావి వేయించారు.ఆయన నిలబెట్టిన అభ్యర్థి పిట్ల కృష్ణ 9వ వార్డులో విజయం సాధించగా,కృష్ణ మంగళవారం నాడు సొంత నిధులతో నూతన మోటర్‌ను బిగించారు.ముఖ్య అతిథిగా హాజరైన శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మధుకర్ రెడ్డి,నీరుడి సుశీల బాబు ను అభినందించారు.అలాగే సొంత నిధులతో మోటర్ బిగించిన 9వ వార్డు సభ్యుడు పిట్ల కృష్ణను గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక మురళీకృష్ణ,పంచాయతీ సెక్రటరీ శేఖర్ గౌడ్,మాజీ కోఆప్షన్ సభ్యుడు లయక్,మాజీ ఎంపీటీసీ లక్ష్మీకుమార్,బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి బుద్దుల బిక్షపతి,వార్డు సభ్యులు బుద్దుల మమత,కోమటి ఆనంద్,దయానంద్,తుడుం రాములు,కొద స్వామి,సంతోష్, రమేష్ పాల్గొన్నారు.

# ఎస్సీ-ఎస్టీ కమిషన్ ఆదేశాలు బేఖాతరు

## బేగరి రాములు కేసులో కొనసాగుతున్న అన్యాయం



జహీరాబాద్, జనవరి 13( ప్రజా జ్యోతి న్యూస్ )ఎస్సీ--ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ బంకి వెంకటయ్య, బాధితుడు బేగరి రాములుకు ఇల్లు నిర్మించుకునేందుకు అవసరమైన అనుమతి పత్రాలు ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించి వెళ్లారు.
అయితే, చైర్మన్ ఆదేశాలను ఎమ్మార్వో పట్టించుకోకుండా, ప్రభుత్వ భూమిలో పల్లె ప్రగతి వనం కేటాయించామని, ఆ స్థలంలో బేగరి రాములు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నాడని పేర్కొంటూ, ఈ నెల 7వ తేదీన నిర్మాణాలు నిలిపివేయాలని నోటీసు జారీ చేశారు. ఎమ్మార్వో జారీ చేసిన నోటీసు సర్వే నంబర్ 21కు సంబంధించినదిగా ఉండగా, వాస్తవానికి 08-07-2021న ఆర్డీవో సర్వే నిర్వహించి, సర్వే నంబర్ 21/15లో బేగరి రాములు కి 4 గుంటల భూమిని అధికారికంగా కేటాయించారు.బేగరి రాములు ఆ స్థలంలో గత 50 సంవత్సరాలుగా పశువుల కొట్టం వేసుకుని నివసిస్తున్న నేపథ్యంలో, ఆ భూమిని ఆయనకు కేటాయించగా, దానికి సంబంధించిన రెవెన్యూ పట్టా పాస్‌బుక్, పహాణీలు కూడా బాధితుడి వద్ద ఉన్నాయి. అన్ని విధాలా చట్టబద్ధ హక్కుదారుడైన బేగరి రాములు కి తీవ్ర అన్యాయం జరుగుతోందని, చట్ట విరుద్ధంగా ఇంటి కూల్చివేతకు పాల్పడ్డ ప్రసాద్ రెడ్డి, అలాగే దీనికి సహకరించిన గ్రామ సర్పంచ్, మరియు రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్టేట్ ఎస్సీ కమిషన్ ఆదేశించి నప్పటికీ, ఇప్పటివరకు బాధితుడికి న్యాయం జరగలేదు. ఈ నేపథ్యంలో, సెంట్రల్ ఎస్సీ--షెడ్యూల్ క్యాస్ట్ కమిషన్ వడ్డేపల్లి రామచందర్ ని కలిసి బాధితులు తరఫున సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎడ్ల మోహన్ బాస్ శ్రీనివాస్ పిటిషన్ అందజేయగా, ఆయన సానుకూలంగా స్పందించి, బాధితుడికి న్యాయం చేయాలని సంబంధిత అధికారు లను ఫోన్ ద్వారా ఆదేశించినట్లు సమాచారం.

# సంక్రాంతి క్రీడా టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం

## చండి గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన ఎస్సై మధుకర్ రెడ్డి



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 13: చండి గ్రామంలో స్థానిక ఎస్ఐ మధుకర్ రెడ్డి వారి సిబ్బందితో కలిసి రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్,సీటుబెల్ట్ వినియోగం ఎంతో ముఖ్యమని ఎస్ఐ ప్రజలకు వివరించారు.తదుపరి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామంలో ఏర్పాటు చేసిన వాలీబాల్,కబడ్డీ,క్రికెట్ టోర్నమెంట్లను ఘనంగా ప్రారంభించారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్నెనిబైటి ప్రవీణ్ గౌడ్,ఉప సర్పంచ్ నర్సింగ్,సౌజన్య నరేష్,వార్డు సభ్యులు సందిలా శ్రీనివాస్ గౌడ్,కర్రే వీరేష్,ఉదరి ఆంజనేయులు,నర్సింగ్ ల్,ఆంజనేయులు, బంగారి గాని వెన్నెల నాగరాజు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

**గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి**

**కరెంట్ వైర్లు, విద్యుత్ స్తంభాల వద్ద జాగ్రత్త**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు**



మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 13 :
మెదక్ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో ప్రజలంతా అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తప్పనిస రిగా పాటించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు సూచించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అంటే గాలిపటాల సంబరమని, అయితే ఆనందంతో పాటు భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల న్నారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో కరెంట్ వైర్లు, విద్యుత్ స్తంభాలు, చెట్ల కొమ్మలు, బిల్డింగ్‌లపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భవనాల పైకప్పులపై గాలిపటాలు ఎగురవేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లలను పెద్దల పర్యవేక్షణలోనే గాలిపటాలు ఎగురవేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా (నైలాన్ దారం) విక్రయం, వినియోగం ప్రాణాంతకంగా మారుతుంద ని పేర్కొన్నారు. చైనా మాంజా వల్ల మనుషులకు, పక్షులకు తీవ్ర గాయాలు జరుగుతున్నా యని, ఈ నేపథ్యంలో జిల్లాలో చైనా మాంజా విక్రయాలు లేదా వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.
చెట్ల కొమ్మలు లేదా కరెంట్ స్తంభాలకు చిక్కుకున్న గాలిపటాలను తీసేందుకు ప్రయత్నించడం ప్రమాదక రమని, అలాంటి సందర్భాల్లో విద్యుత్ శాఖ లేదా సంబంధి త అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

# పండగలను ఉత్సాహంగా జరుపుకోవాలి

## శ్రామిక సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

## బహుమతులు ప్రధానం




జహీరాబాద్, జనవరి 13( ప్రజా జ్యోతి న్యూస్ )పండగలను అందరూ ఐక్యంగా కలిసిమెలిసి జరుపుకోవాలని మరింత ఉత్సాహం ఉల్లాసం పండగల ద్వారా వస్తుందని స్టార్ కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్తేర్ రాణి, సామాజిక కార్యకర్త అనిత అన్నారు. ఈరోజు "శ్రామిక సంక్షేమ కేంద్రం ఎస్.ఎస్.కే" ఆధ్వర్యంలో మహేంద్ర కాలనీ ఆనంద్ నగర్ వద్ద సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వ హించడం జరిగింది. ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ ద్వారా ముగ్గులను వేయడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారిలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయడంతో పాటు పాల్గొన్న ప్రతి వారికి జ్ఞాపకలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్తేర్ రాణి, అనిత మాట్లాడుతూ పండగలను అందరూ ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకోవడం జరుగుతుందని అందులో సంక్రాంతి పండుగకు ముగ్గులు ప్రత్యేకం అన్నారు. ముగ్గుల పోటీలు ఎస్.ఎస్.కే నిర్వహించడం సంతోషదాయకమని భవిష్యత్తులో కూడా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాల ని ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరినీ అభినందించాం ు. శ్రామిక సంక్షేమ కేంద్రం కన్వీనర్ సాయి గౌడ్, ఆ కాలనీ పెద్దలు అశోక్ గౌడ్, ప్రేమ్ చందర్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ కుమార్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## కడ్పల్ లో గృహ జ్యోతి కార్డులు పంపిణీ: లైన్మెన్ ఖాజా మియా



సిర్గాపూర్ జనవరి 13(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ 200 యూనిట్లు అప్లై చేసుకున్న వారికి కార్డులు రావడం జరిగింది. గ్రామానికి మొత్తం కార్డులు 451 రాగా వాటిని గ్రామ విద్యుత్ అధికారుల లైన్మెన్ ఖాజా మియా లబ్ధిదారులకు సర్పంచ్ మల్లగారి విమల విట్టల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అరుణ్ సమక్షంలో అందించారు. రాత్రి 8 గంటలైన ప్రతి ఇంటిటికీ తిరిగి లైన్మెన్ ఖాజా మియా అందించారు.

## సిర్గాపూర్ పీహెచ్సీని తనిఖీ చేసిన డిప్యూటీ డి.ఎం.హెచ్.వో



సిర్గాపూర్ జనవరి 13(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళ వారం డిప్యూటీ డీఎంహెచ్వో శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు స్థానికంగా ప్రజలకందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ మేరకు రికార్డులన్ని తనిఖీ చేశారు. ఓపీ, ఇన్ పేషంట్, ప్రసవాల సంఖ్య వివరాలను పరిశీలించారు. అనంతరం మందుల స్టోరేజ్లో మందులను తనిఖీ చేశారు. ఎం ఎల్.హెచ్.పి రామ్, శ్రీనివాస్, ఫార్మసిస్ట్ రఘు, ఎంపిహెచ్ఏ మేల్ రాంచేందర్, ప్రమీల, యశోద ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: ఎస్ఐ పోచయ్య



ప్రజా జ్యోతి రేగోడ్( 13 జనవరి 2026): మండల కేంద్రమైన రేగోడు లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసారం గ్రామపంచాయతీ ఆవరణలో రేగోడు తాసిల్దార్ దత్తు రెడ్డి , సబ్ ఇన్స్పెక్టర్ గారు పోచయ్య ఆధ్వర్యంలో రోడ్డు భద్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సై పోచయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని విధిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని అలాగే ఫోర్ వీల్ డ్రైవ్ చేసేవారు సీటు బెల్టు ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఏదైనా ప్రమాదం జరిగితే వాహన యజమానులకు చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోబడతాయని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో రేగోడు గ్రామ సర్పంచ్ పర్విన్ సుల్తానా చోటిమియా, మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్, ఉప సర్పంచ్ దుద్యల ధనలక్ష్మి మల్లికార్జున్ వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లేటి శ్రీధర్ గుప్తా యువ నాయకుడు చక్రపాణి ,వర్డ్ మెంబెర్స్ మోచి మోహన్, పూర్ణచందర్ అవుసలి రమేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వడ్డేపల్లి శివకుమార్, నాయకులు దుద్దాల శివకుమార్ వెన్నెలా రాజు ,లతీఫ్ ,మతిన్, దశరథ్ లక్కపల్లి సంగమేశ్వర్ గుంతచేను వీరన్న కొంపల్లి శేఖర్ రాయిపల్లి రమేష్ ఆటో డ్రైవర్స్ మెతుకు ఆంజనేయులు, మున్నూరి శివరాజ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది .

# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి13అంగన్వాడి సేవలను లబ్ధిదారులు వినియోగించుకోవాలని సర్పంచ్ పెరుమాండ్ల కాడి యశోద బాలకృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాంపల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ రాణి ఆధ్వర్యంలో ఏ ఎల్ ఎం ఎస్ సి ,కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ యశోద ఐసిడిఎస్ రైలాపూర్ సెక్టర్ సూపర్వైజర్ లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ లక్ష్మి కేంద్రంలోని గర్భిణీలకు చిన్నారుల తల్లులకు ,కిశోర బాలికలకు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని కేంద్రంలోనే తీసుకోవాలన్నారు. గ్రోత్ కార్డు చూపించి పిల్లల ఎదుగుదల గురించి పరిశీలించారు. అలాగే కిషోర్ బాలికలకు బాల్య వివాహాల పైన అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా సర్పంచ్ యశోద మాట్లాడుతూ అంగన్వాడి సేవలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం సర్పంచ్ యశోదను సూపర్వైజర్ లక్ష్మి, టీచర్ రాణి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఎం ఎస్ సి,కమిటీ సభ్యులు, ఆయా పాము పోచమ్మ, గర్భిణీలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా అవగహన సదస్సు నిర్వహణ.. ఎస్. ఐ. ఏ రవి గౌడ్.




కల్హే ర్. 13. జనవరి ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. కేంద్రంలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న గ్రామం బాచేపల్లిలో రోడ్డు భద్రత వారోత్సవాలను సబ్బ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ జనవరి తేదీ 13.01.2026 నుండి వారం వరకు జరిగే రోడ్డు భద్రత వారోత్సవ నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ సూచనలు అనుకూలంగా జీవితమే ఒక స్వర్గసీమ కుటుంబానికి ధీమా జీవితం చీకటిమయం కాకుండా ఉండాలంటే రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. ప్రమాణాలు భాగంగా బాచుపల్లి గ్రామంలో ఎర్రివ్ అలీవ్ ప్రోగ్రాం నిర్వహించ టం .వాహన దారులు రోడు నియమాలు పాటిస్తూ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కల్గిగి ఉండాలి, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదు, హేల్మేంట్, సీట్ బెల్ట్ ధరించాలి, రాంగ్ రూట్లో, అదిక స్పీడ్ లో వెళ్ళకూడదు, మైనర్ పిల్లలకు డ్రైవింగ్ చేయకూడదు, రోడ్డు ప్రమాదాల వాళ్ళ జరిగే నష్టాల గురించి వివరించటం జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ రవి గౌడ్ కల్హేర్, పోలీస్ సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామ సీనియర్ సిటిజెన్. యువతి యువకులు పాల్గొనడం జరిగింది.



## గెలుపే లక్ష్యంగా మున్సిపల్ ఎన్నికల్లో పని చేయాలి సన్నాహక సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ పతి జయపాల్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్ కనవరి 13 (ప్రజా జ్యోతి)సంగారెడ్డి జిల్లా ఖేడ్ మున్సిపాలిటీలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కచ్చితంగా ఖేడ్ మున్సిపాలిటీలో గులాబీ జెండా దిగడం ఖాయమని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను తెలియజేశరు. మాజీ జెడ్పీ చైర్మన్ పతి జయపాల్ రెడ్డి, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, మాజీ ఎంపిటిసి ముజామిల్, మాజీ కౌన్సిలర్లు అభిషేక్ షెత్కార్, విఠల్, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు లయక్, అంబాదాస్,ఉబేద్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, నాయకుల సతీశ్ దేశ్ముక్,కొమ్ము శేఖర్, అబ్బు, దుర్గయ్య, నర్సింలు, నాగరాజు,కిరణ్ రావు పాటిల్,అశోక్ రెడ్డి,తుకారాం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుంది -మన్సన్ పల్లి సర్పంచ్ రవిందర్

**అందోలు, జనవరి13, (ప్రజాజ్యోతి):** క్రీడలు ఆడడం ద్వారా మంచి క్రమశిక్షణ అలవడుతుందని మన్సన్ పల్లి సర్పంచ్ రవిందర్ అన్నారు. అందోలు మండలం మన్సన్ పల్లి గ్రామంలో మంగళవారం క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవం వేడుకల్లో సర్పంచ్ రవీందర్ పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని కాపాడతాయని, యువకుల్లో మంచి క్రమశిక్షణ అలవడేందుకు క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. మన గ్రామ స్థాయి క్రికెట్ తో పాటు సీఎం కప్ క్రీడల్లో కూడా మన గ్రామం నుండి యువకులు పాల్గొనాలని సూచించారు. అందుకోసం ప్రభుత్వం వారు సూచించిన వెబ్ సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలి తెలిపారు. సిఎం కప్ క్రీడల్లో పాల్గొని మంచి ప్రదర్శనతో మన గ్రామానికి గుర్తింపు తేవాలని సూచించారు. పండగ సందర్భంగా జరుగుతున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవంలో మాజీ సర్పంచ్ సాయిలు, మాజీ ఎంపిటిసి శ్రీశైల మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ నారాయణ, గ్రామ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: సీఐ వెంకటే రెడ్డి



సిర్గాపూర్/కంగ్టి/కల్హేర్ జనవరి 13(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్/కల్హేర్/కంగ్టి మండల కేంద్రాలల్లో కంగ్టి సీఐ వెంకటే రెడ్డి ప్రజలకు పిలుపు రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు ప్రతి పౌరుడూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సీఐ వెంకటే రెడ్డి పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర పోలీస్‌శాఖ చేపట్టిన 'అరైవ్ అలైవ్' రోడ్డు సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సర్పంచ్లు సైతం భాగస్వాములయ్యారని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరితో రోడ్డు భద్రతా మండలల్లో తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా సీఐ వెంకటే రెడ్డి మాట్లాడుతూ...ఇక నుంచి హెల్మెట్ ధరించకపోవడం, సీటుబెల్ట్ వినియోగం లేకపోవడం, వాహనం నడుపుతూ మొబైల్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, మీటర్-యూనిఫాం నిబంధనలు ఉల్లంఘించడం, హైబీమ్ లైట్లు, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్‌పై ప్రత్యేకంగా దృష్టి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేష్, ఎస్ఐ-2 నారాయణ,పోలీస్ సిబ్బంది, సర్పంచ్ శ్రీనివాస్ రావ్, ప్రజలు, విద్యార్థులు, యువత, మీడియా, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి, ప్రమాదాలు నియంత్రించాలని ప్రతిజ్ఞ చేయించారు.

# బతుకమ్మ తండాలో చెత్త ఆటో అందజేత





## శ్రీ జగదాంబ సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు

కౌడిపల్లి, జనవరి 13 (ప్రజా జ్యోతి): కౌడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బతుకమ్మ తండాలో మంగళవారం శ్రీ జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు క్షేమంగా ఉండాలని ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం తండాలో చెత్త సేకరణకు ఉపయోగించే ఆటో గత కొంతకాలంగా చెడిపోవడంతో, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించిన నూతన సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ఆదేశాల మేరకు ఆటోకు మరమ్మత్తులు చేపట్టారు. ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు మురళీ నాయక్, దేవేందర్, మక్బూల్, లక్ష్మి, శరత్ కుమార్ తదితరుల సమక్షంలో ఆటోకు వాహన పూజలు నిర్వహించారు.

తదనంతరం వార్డు సభ్యుడు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో చెత్త సేకరణ ఆటోను బతుకమ్మ తండా ప్రజలకు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, చెత్త సేకరణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దర్జీ చంద్రం, బచ్చలి నాగరాజు, రాగుల భూమయ్య పటేల్, వెంకటేశ్వరరావు, కిషోర్ గౌడ్, బ్రద్ నాయక్, జయరాం నాయక్, పాండు నాయక్, సజ్జనాయక్, జగన్ నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# స్త్రీ శక్తి మండల మహిళ సమైక్య కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 13**

వెల్దుర్తి మండల కేంద్రంలోని స్త్రీ శక్తి మండల మహిళ సమైక్య కార్యాలయంలో విధుల నిర్వాహణపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏపిఎం అధికారి సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మహిళా సమైక్య సభ్యులు గట్టిగా ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి అధికారి ఎప్పుడు వస్తున్నాడు? ఎప్పుడు వెళ్తున్నాడు? ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొంది. కార్యాలయాన్ని సందర్శించే ప్రతి రోజూ ఏపిఎం కుర్చీ ఖాళీగానే దర్శనమిస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ఈ నిర్లక్ష్య ధోరణి వల్ల మహిళా సమైక్య కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతింటు న్నాయని తెలిపారు. ప్రజాసేవ కోసం నియమితులైన అధికారులు ఈ విధంగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే తమ సమస్యలకు పరిష్కారం





ఎక్కడ దొరుకుతుందో అర్థం కావడం లేదని మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఈ అంశంపై వారం రోజుల క్రితమే వార్త ప్రచురించినప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క ఉన్నతాధికారి కూడా స్పందించకపోవడం గమనార్హం. ఇది అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని మహిళలు మండిపడుతున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఏపిఎం గైర్హాజరుపై తక్షణ విచారణ చేపట్టాలని, ప్రతిరోజూ కార్యాలయానికి హాజరు అయ్యేలా కఠిన ఆదేశాలు జారీ చేయాలని, మహిళా సమైక్య కార్యకలాపాలకు ఆటంకం కలిగించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మహిళా సభ్యులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# శివరావు షెట్కార్ మాజీ ఎమ్మెల్యే ప్రజాసేవా దృక్పథం

## రాజకీ జీవిత ప్రజలకు అందించిన గొప్ప నేత మాజీ సర్పంచ్ కుమార్ నగేష

నారాయణఖేడ్ జనవరి 13 (ప్రజా జ్యోతి) కీర్తి శేషులు మాజీ ఎమ్మెల్యే శివరావు షెట్కార్ ప్రజాసేవా దృక్పథం, రాజకీ జీవితశీ ప్రజలకు అందించిన గొప్ప త్యాగమూర్తి అని మాజీ సర్పంచ్ రేవప్ప కుమార్ నగేష్ తెలిపారు. శివరావు షెట్కార్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం నారాయణఖేడ్‌లోని ఆయన సమాధి వద్ద నిర్వహించిన సర్వధర్మ సమ్మేళనం,వర్ధంతి సభలోపాల్గొన్నారు. శివరావు షెట్కార్ ప్రజాసేవా దృక్పథం,



రాజకీయ జీవితాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోనాగేందర్ రావు, సుధ, నాగేంద్ర స్వామి, మాజీ ఎంపీటీసీ విఠ్ఠల్, కిష్టయ్య, రమేష్, శైలు, అశోక్, తదితయులు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.